క్లుప్తంగా

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు

అల్లాదుర్గం(మెదక్): రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి గురువారం విలేకర్లతో చెప్పారు. మండలంలోని అప్పాజీపల్లి, ముస్లాపూర్, అల్లాదుర్గం, రెడ్డిపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, మరో రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తవుతుందన్నారు. ఏ గ్రామంలో రైతుల వద్ద ధాన్యం ఉన్న అల్లాదుర్గం కేంద్రంలో విక్రయించాలన్నారు.

అంగన్‌వాడీ నూతన భవనం ప్రారంభం

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఉల్లితిమ్మాయిపల్లిలో ఎంపీపీ నిధుల నుంచి నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని గురువారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్తమ్మ, సీడీపీఓ స్వరూపరాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో వినాయక ఆలయం వద్ద ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన వైభవంగా జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి, రవీందర్, డాక్టర్ సత్యానారాయణ, వనం నర్సింలు పాల్గొన్నారు.

బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు



కౌంటర్‌ను ప్రారంభిస్తున్న డీఎం

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రజల సౌకర్యం కోసం కౌడిపల్లి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బస్‌పాస్ కౌంటర్‌ను టీఎస్ఆర్టీసీ మెదక్ డిపో మేనేజర్ రవిచందర్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డీఎం వీరబాబు, పీఆర్ఓ రమేశ్, కంట్రోలర్ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

'చైర్‌పర్సన్ వ్యాఖ్యలు సరికాదు'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): స్వరాష్ట్రం వచ్చాకే తెలంగాణ సస్యశ్యామలం అయ్యిందని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి వ్యాఖ్యానించడంపై మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరావు, సుదర్శన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ ఖండించారు. గురువారం శివ్వంపేటలో వారు మాట్లాడుతూ మండలంలోని అజ్జమర్రిలో చెక్‌డ్యాం ప్రారంభోత్సవంలో సునీతారెడ్డి రాష్ట్రం ఏర్పడక ముందు ఎడారిగా ఉండేదని, ప్రస్తుతం సస్యశ్యామలం అయ్యిందని అనడంపై తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో మంత్రిగా పనిచేసి ఇప్పుడు ఇలా మాట్లాడడం పై ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.

దళారులను నమ్మొద్దు
రజక సంఘం జిల్లా అధ్యక్షుడు స్వామి



మెదక్‌జోన్: రజకులకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఇప్పిస్తామనే మధ్య దళారులను నమ్మొద్దని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి పేర్కొన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతివృత్తిలో భాగంగా రజకులకు సైతం ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం చేసేందుకు ముందుకు వచ్చిందని, ఇందుకు పైసా ఖర్చు లేకుండా అర్హులందరికి ఆర్థిక సహాయం చేస్తోందన్నారు. ఇందుకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రం, ఆధాయం, బ్యాంక్ అకౌంట్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డులు తీసుకుని మీసేవా, లేదా ఏదేని ఇంటర్‌నెట్ సెంటర్‌కు వెళ్తే వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేస్తారన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

గజ్వేల్‌రూరల్: గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 4వ వార్డుకు చెందిన ఎల్ల సిద్ధులు పేర్కొన్నారు. 4వ వార్డులోని పోచమ్మతల్లి, ముత్యాలమ్మ దేవతల ఆలయ పునర్నిర్మాణం కోసం ఎల్ల సిద్ధులు పద్మ దంపతులు రూ. లక్షా 20వేలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నర్సయ్య, భిక్షపతి, దుర్గయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెరువుల పండగ



తూప్రాన్ వేడుకలో కలెక్టర్ రాజర్షిషా



నర్సాపూర్: బతుకమ్మలతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



రామాయంపేటలో ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ జితేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి



టేక్మాల్(మెదక్): బొద్మట్‌పల్లిలో ..



కౌడిపల్లిలో..



చిన్నశంకరంపేట(మెదక్): మడూర్‌లో..



పెద్దశంకరంపేటలో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): బోనాలు ఎత్తుకున్న ఎంపీపీ, ఎంపీడీఓ



అల్లాదుర్గం: బహిరన్‌దిబ్బలో..



కౌడిపల్లిలో..



మనోహరాబాద్(తూప్రాన్): దండుపల్లి వద్ద ..



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో..



నర్సాపూర్ రూరల్: బతుకమ్మలతో మహిళలు



శివ్వంపేటలో ..



చేగుంటలో ..



చిన్నశంకరంపేట(మెదక్): సూరారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

నర్సాపూర్: పట్టణానికి చెందిన రాయరావు చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఊరూర చెరువుల పండగ సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. చెరువును ఆనుకొని అర్బన్ పార్కు ఉన్నందున పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ.. రాయరావు చెరువును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోనే రాయరావు చెరువు అతి పెద్ద చెరువని, దానిని నీటితో నింపితే చాలా గ్రామాలకు మేలు జరుగుతుందని చెప్పారు. చెరువు పండగ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి బోనాలు, బతుకమ్మలతో మహిళలతో కలిసి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, కమిషనర్ వెంకట్‌గోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, ప్యాక్స్ చైర్మన్ రాజుయాదవ్ పలువురు కౌన్సిలర్లు, నాయకులు ర్యాలీగా బయలు దేరి చెరువు వద్దకు చేరుకున్నారు. అక్కడ బతుకమ్మలు మహిళలు ఆడి పాడారు. అనంతరం వాటిని చెరువులో నిమజ్జనం చేశారు. బోనాలను కట్ట మైసమ్మ అమ్మవారికి సమర్పించారు.

తూప్రాన్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఊరురా విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. తూప్రాన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, ఆర్డీఓ శ్యాంప్రకాశ్, మున్సిపల్ కమిషనర్ మోహన్, కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో గురువారం చెరువుల పండగను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి మల్లె చెరువు వద్దకు ఊరేగింపు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జితేందర్, మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బడిబాటను వినియోగించుకోవాలి



కర్నాల్‌పల్లిలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

చేగుంట(తూప్రాన్): ప్రాథమిక పాఠశాల కర్నాల్‌పల్లిలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, సర్పంచ్ సంతోష్‌రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారికి ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫాం ఇస్తారని తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు



ముస్తాబైన నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాలు

నర్సాపూర్ రూరల్: మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాల్లో గురువారం ప్రతిష్ఠోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యావాచనం, గోపూజ, పంచగవ్య ప్రాశణ, ఋుత్విక్ వరణం, అఖండ దీపారాధన, మండప దేవత ఆవాహన హారతి, తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం అగ్నిప్రతిష్ఠ, వాస్తు హోమం, పరియాగ్ని కరణం, జలాధివాసం, ప్రదోషపూజ, వేదస్వస్తి, వంటి పూజ చేశారు. 9వ తేదీ శుక్రవారం దాణ్య పుష్ప పళషయ్యాదివాసం ఉంటుందని అర్చకులు తెలిపారు. 10వ యంత్ర ప్రతిష్ఠ, కలాన్యాసము ప్రాణప్రతిష్ఠ, పూర్ణాహుతి, మంగళహారతి, మహామంత్ర పుష్పం, మహాదాశీర్వచనం ఉంటుందని తెలిపారు. పెద్ద ఎత్తు భక్తులు హాజరు కావాలని గ్రామ ఆలయ కమిటీ సభ్యులు కోరారు. నిరంతరం అన్నదానం ఉంటుందన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొత్తచెరువు తండా పంచాయతీ పరిధిలోని మొండితండాలో నూతనంగా నిర్మించిన జగదాంబమాత, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేతో పాటు డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామాగౌడ్, సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ సునీత, నాయకులు పాల్గొన్నారు. ఆలయానికి టీపీసీసీ కార్యదర్శి రాజిరెడ్డి రూ.25వేలు విరాళం ఇచ్చారు.

'ప్రభుత్వానికి భూమి అప్పగించాలి'



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

రాయపోలు(దుబ్బాక): సుమారు 500 మీటర్ల మేరకు భూమిని ప్రభుత్వానికి అప్పగిస్తే తారురోడ్డు వేసేందుకు కృషి చేస్తామని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. రాయపోలు మండల కేంద్రంలోని గుర్రపుకుంట రోడ్డును సొంత నిధులతో మరమ్మతు చేయిస్తున్నారు. కాగా గురువారం ఆ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయపోలు మండల కేంద్రం నుంచి గుర్రపుకుంట కట్ట మీదుగా దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ వరకు తారురోడ్డు వేయాలంటే ఈ ప్రాంతంలోని రైతులు సుమారుగా 500ల మీటర్ల వరకు భూమిని అప్పగించాలని, అప్పుడు ప్రభుత్వంతో మాట్లాడి దసరాలోగా తారురోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు రవీందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంకిడి స్వామి తదితరులున్నారు.

నివాళి



పండ్లు పంపిణీ చేస్తున్న కాలేజీ సిబ్బంది

నర్సాపూర్: శ్రీ విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ బీవీ రాజు వర్ధంతిని సందర్భంగా బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీ సిబ్బంది ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం నర్సాపూర్‌లోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాలలో కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, కాలేజీ ప్రిన్సిపాల్ సంజయ్ దూబె, ఏఓలు సురేశ్, వర్మ, సూపరింటెండెంట్ డాక్టర్ మీర్జానజీం బేగ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాయపల్లి మాజీ సర్పంచ్ మృతి

తూప్రాన్: మండలంలోని వెంకటాయపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాంరాజు అనసూయ (65) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో గురువారం ఇంటి వద్ద ఆమె మృతి చెందింది. మృతురాలు 2019 వరకు ఐదేళ్ల పాటు గ్రామ సర్పంచ్‌గా పదవి బాధ్యతలు నిర్వర్తించారు.

కరాటే పోటీలో విద్యార్థులు ప్రతిభ



బ్లాక్ బెల్ట్ సాధించిన ప్రసన్నను అభినందిస్తున్న మాస్టర్లు



మెదక్ మున్సిపాలిటీ: ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

మెదక్ మున్సిపాలిటీ: కరాటే బ్లాక్ బెల్ట్ పరీక్షల్లో మెదక్ విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించారని కరాటే మాస్టర్ దినకర్ అన్నారు. గురువారం పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో రెంజుకి షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆకాడమీ ఆఫ్ ఇండియా వారు మెదక్ జిల్లా స్థాయి కరాటే బ్లాక్ బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ బెల్టు ఎగ్జామ్‌కు ఎగ్జామినర్‌గా కరాటే మాస్టర్ నగేశ్, పర్యవేక్షకులుగా అశోక్ మాస్టర్ వ్యవహరించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో మెదక్, కొల్చారం, ఘనపూర్, శంకరంపేట్ నుంచి 25 మంది విద్యార్థులు పాల్గొనగా మెదక్ పట్టణానికి చెందిన ఏడుగురు విద్యార్థులు విజయం సాధించినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో విద్యాసాగర్, మల్లేశం, గణేశ్, జియామీర్, నీతన్య సిరి, మణికంఠ, అబ్దుల్లా, సూరజ్ పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని రుస్తుంపేట గ్రామానికి చెందిన మద్దికుంట ప్రసన్న గురువారం జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించింది. దీంతో ప్రసన్నను కరాటే మాస్టర్లు నగేష్, అశోక్ లో అభినందించారు.

నేటి నుంచి విలేజ్ బస్ ఆఫీసర్ల సేవలు ప్రారంభం

గజ్వేల్‌రూరల్: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలతో పాటు పట్టణాల్లోని ప్రజలకు ఆర్టీసీ ద్వారా సేవలందించేందుకు «విలేజ్ బస్ ఆఫీసర్స్» కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుందని జీపీపీ(గజ్వేల్–ప్రజ్ఞాపూర్) ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ పేర్కొన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు రవాణా సదుపాయం, సేవలందించేందుకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విలేజ్ బస్ ఆఫీసర్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, వీరి సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వీరు డిపో అధికారులకు, ప్రజలకు మధ్య సమన్వయకర్తలుగా ఉంటారని సూచించారు.

మృగశిర డిమాండ్..



నర్సాపూర్ మెయిన్‌రోడ్డుపై దుకాణాల వద్ద కొనుగోలు దారులు



పెద్దశంకరంపేట చేపల మార్కెట్‌లో..

నర్సాపూర్: మృగశిర కార్తె సందర్భంగా చేపలకు చాలా డిమాండ్ ఉంది. గురువారం పట్టణంలోని మెయిన్ రోడ్డుపై చేపల వ్యాపారులు దుకాణాలు పెట్టి చేపలు విక్రయించారు. కిలో కొర్రమీను 500 నుంచి 600ల వరకు విక్రయించారు.

పాపన్నపేట(మెదక్): మృగశిర కార్తె రోజున కొర్రమీను కొండెక్కింది. గురువారం రోజు మండలంలో చేపల ధరలకు రెక్కలొచ్చాయి. మామూలు దినాల్లో రూ.300లకు కిలో దొరికే కొర్రమీను రూ.600లకు విక్రయించారు. రూ.125 ఉండే తెల్ల రకం చేప కిలోకి రూ.250కి విక్రయించారు. పాపన్నపేట మండలానికి చుట్టూర మంజీర నది, సుమారు 56 చెరువులు, కుంటలు ఉండటంతో చేపలు విరివిగా దొరుకుతాయి. ఇక్కడి నుంచి అనునిత్యం హైదరాబాద్‌కు రవాణా చేస్తుంటారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సంత కావడంతో కొనుగోలు దారులతో మార్కెట్ కిటకిటలాడింది. కొర్రమీను చేప రూ.650 పలుకగా, రవుట, బొచ్చ, ఇతర చేపలు రూ.200 నుంచి రూ.150 వరకు విక్రయించారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని మార్కెట్లో చేపల రేట్లు అమాంతం పెరిగాయి. చెరువుల పండగ దినోత్సవం జరపడం అక్కడ ఏర్పాటు చేసే విందుకు నిర్వాహకులు పెద్ద ఎత్తున చేపలు కొనుగోలు చేయడంతో చేపల రేట్లుకు మరింత డిమాండ్ పెరిగింది.



పాపన్నపేట(మెదక్): మల్లంపేట చెరువులో చేపలు పడుతున్న మత్స్య కారులు